నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 1 అక్టోబర్ 2023 SUNDAY, OCTOBER 1, 2023 | JANAGAON | పేజీలు PAGES : 12









జనగామలోని ఆరోగ్య మహిళ కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

# మహిళల ఆరోగ్యానికి భరోసా..

అతివల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందుకోసం జిల్లాలో ఏడు చోట్ల 'ఆరోగ్య మహిళ' కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇక్కడ ప్రతి మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా రక్తహీనత, థైరాయిడ్, ఊబకాయం, బీపీ, షుగర్, విటమిన్ లోపం వంటి 54 రకాల జబ్బులకు సత్వరమే చికిత్స అందిస్తున్నారు. జిల్లాలో మొదటి విడుతగా స్టేషన్‌ఘన్‌పూర్, ఇప్పగూడెంలో ఆరోగ్యమహిళ కేంద్రాలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలొచ్చాయి. దీంతో రెండో విడుతగా ఇటీవల బచ్చన్నపేట, పాలకుర్తి, దేవరుప్పల, లింగాలఘనపురం, జనగామలోని ధర్మకంచ అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవలకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటి వరకు 2,564 మంది మహిళలకు వివిధ రకాల జబ్బులకు చికిత్స అందించారు. క్యాన్సర్, ఇతర జబ్బులకు సంబంధించి 478 మంది రోగులను ప్రధాన వైద్యశాలలకు రెఫర్ చేశారు. కార్పొరేట్‌కు దీటుగా సర్కారు దవాఖానల్లో వైద్య సేవలందుతుండడంతో పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా మేలు జరుగుతున్నది. *-జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 30*

సర్కారు దవాఖానల్లో ఆరోగ్య మహిళ కేంద్రాలు

- కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు
- 30 వారాల్లో 2,564 మందికి పరీక్షలు
- జిల్లాలో ఏడు చోట్ల ప్రత్యేక శిబిరాలు
- ఖరీదైన 54 రకాల వ్యాధులకు చికిత్స
- ప్రతి మంగళవారం వైద్య నిపుణులతో హెల్త్ టెస్టు

3లో



పాలకుర్తిలో నిర్వహించిన పద్మశాలీల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## బీఆర్‌ఎస్ పాలనలోనే
# చేనేతకు గుర్తింపు

- సీఎం కేసీఆర్ కృషితోనే వృత్తిదారులకు పూర్వవైభవం
- త్వరలోనే కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు
- చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8

సమైక్య పాలనలో చేనేత రంగం అభివృద్ధికి నోచుకోలేదని, పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గుర్తింపు తీసుకొచ్చారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రూ.20 లక్షలతో పాలకుర్తిలో నిర్మించే పద్మశాలీ కల్యాణ మండపం పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నట్లుగానే చేనేత, గీత కార్మికులకు పింఛన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు. నేతన్నకు బీమా పథకాన్ని 57 ఏళ్ల నుంచి 75 ఏళ్లకు పెంచుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారని వివరించారు. త్వరలోనే కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎర్రబెల్లి పేర్కొన్నారు. *-పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 30*

# సీఎం కేసీఆర్ నిర్ణయమే శిరోధార్యం



జనగామలో లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

- అభినేత శరీరమే ఈ ముత్తిరెడ్డి..
- ముఖ్యమంత్రి సహకారంతోనే జనగామలో మెడికల్ కాలేజీ
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

6వ పేజీలో..

# ప్రతి ఎకరా సాగులోకి..

**సీఎం కేసీఆర్ కృషితో మెట్ట ప్రాంతాలూ పచ్చబడుతున్నాయి**



గుండ్లసాగర్ పైపులైన్ వద్ద ఉప్పొంగుతున్న గంగమ్మకు నమస్కరిస్తున్న ఎమ్మెల్సీ పల్లా

- తెలంగాణలో పడావు భూములన్నీ సస్యశ్యామలం
- రైతుబంధు రాష్ట్ర సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- గుండ్లసాగర్ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల
- వేలేరు, లోక్యాతండా, మిరపకుంట తండా, ఎర్రబెల్లి గ్రామాలకు సాగునీరు
- మండల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధుల హర్షం

6